జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
22 శనివారం ,ఆగస్టు 2026 పేజీలు:09



08లో

## వర లక్ష్మి వ్రతం భక్తుల సంబరం

మహమ్మదాబాద్ శివాలయం లో సామూహిక పూజలు




**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 21:**

కోదండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరుపాకుల గ్రామంలోని చేపల చెరువు కట్ట సమీపంలో శుక్రవారం బ్లూ కోల్ట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అక్రమంగా మట్టి తవ్వకం మరియు రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించారు. కోదండాపూర్ పి ఎస్ ఆదేశాల మేరకు పి సి-1200 గంధం పృద్విరాజ్ మరియు -831 పి.సాయిబాబా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, టీఎస్ 34 జి 8236,టీఎస్ 33 జీ6242 నంబర్ల గల రెండు ట్రాక్టర్లు, రిజిస్ట్రేషన్ నంబర్ లేని ఒక ట్రాక్టర్ మరియు టీజీ07 ఎన్ 0925 నంబర్ గల జెసిబి ను తనిఖీ చేశారు.

మిగతా 8 లో




**గద్వాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 21:నీ**టి పారుదల శాఖ అధికారులు రైతులతో కలిసి శుక్రవారము అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు నెట్టెంపాడు  కాలువను పరిశీలించారు. ఇంజనీరింగ్ సూపర్ సూపర్ డెంటింగ్ కేశవరావుకు వినతి పత్రం అందజేసిన అనంతరం అలంపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గ కీలకమైన సాగునీటి పనులు పూర్తి కాకపోవడం వేలాది ఎకరాల సాగుభూమికి నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జవహర్ నెట్టెంపాడుఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి  రిజర్వాయర్ దగ్గర ప్యాకేజీ  నంబర్లు 99 మరియు100 కింద కాల్వ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా చివరి ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందించవచ్చు.తాటికుంట రిజర్వాయర్‌కు అనుసంధానించే ప్యాకేజీ నం 106 కింద ఉన్న లింక్ ఛానల్ పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి.ఈ కీలకమైన లింక్ పూర్తి కావడం అనేది కొత్త ఆయకట్టు మరియు చివరి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందించడానికి ఎంతో అవసరం.కరవు పీడిత ప్రాంతాలకు సాగునీటి సౌకర్యాలుకల్పించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి హయాంలో ఈ ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టు రూపకల్పన జరిగింది.దురదృష్టవశాత్తు,ఇన్ని సంవత్సరాలు గడిచినా,ఈ ప్రాజెక్టు అసంపూర్తిగానే ఉండిపోయి,రైతాంగానికి అందాల్సిన ఫలాలు దక్కకుండా పోతున్నాయి.ఇటిక్యాల,ఐజ,వడ్డేపల్లి మరియు మానవపాడు మండలాల రైతులు నూతన ఆయకట్టు కింద సాగునీటి సౌకర్యాల కోసం ఏళ్లుగాఎదురుచూస్తున్నారు.పెండింగ్‌లో ఉన్న ఈ పనులను పూర్తి చేయడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది,రైతుల జీవనోపాధి మెరుగుపడుతుంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కింద ఉన్న ప్యాకేజీ నంబర్లు 99, 100 మరియు



106 కాలువలోపెరుకపోయిన జమ్మును గడ్డి ని వెంటనే పనులను త్వరగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయా గ్రామస్తులు రైతులు పాల్గొనడం జరిగింది.

# నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారి ఆదేశానుసారం కృష్ణ మండలం ఖాన్ దొడ్డి మరియు హిందూపూర్ గ్రామాలలో ప్రజా పాలనలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయప్ప గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , మరియు గ్రామ సర్పంచ్ సంగోల వెంకటేష్, కోర్బన్ మహేష్ ఉపసర్పంచ్ దుకాణం శ్రీనివాస్ వాకిటి బాబు జీ పీ ఓ తిరుపతి గీత ఠాకూర్ రేషన్ కార్డు డీలర్ సుగప్ప వార్డు మెంబర్లు, షేకప్ప గౌడ , కోర్బన్ శంకర్ , కాశప్ప , వెంకటేష్ , మల్లప్ప , నర్సప్ప , తైమప్ప , మహమూద్ , శంకర్ ,ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు,మహిళలు,పెద్దలు మరియు గ్రామ ప్రజలు యువకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మీ యొక్క స్మార్ట్ రేషన్ కార్డులు సులభతరంగా, అర్థవంతంగా ఉన్నాయని గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేశారు



# పెద్దపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మల్దకల్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు పొందే సౌకర్యం కలుగుతుందని సర్పంచ్ తెలిపారు.డిజిటల్ విధానంతో రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి,అవినీతికి తావు లేకుండా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.“ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం.పేదల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం”అని సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీవో యాదగిరి,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింహా,వార్డు సభ్యులు శివ,వెంకటేష్,గ్రామస్తులు శివన్న,కురువ నర్సింహా,అశోక్,ప్రశాంత్,రంగస్వామి,అంజి తదితరులు పాల్గొన్నారు.




# విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**గద్వాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం ధరూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి చదువు,అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు.విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని సూచించారు.విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించడంతో పాటు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు.విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించి,విద్యార్థులతో కలిసి భోజన నాణ్యతపై ఆరా తీశారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.వంటగది, స్టోర్ గదులను పరిశీలించి పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.కేజీబీవీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను



పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు.విద్యుత్,డ్రైనేజీ సమస్యలను సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ నందిని,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప

**ప్రజాజ్యోతి గండీడ్:**

గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన నీరేటి రామచంద్రయ్య అనారోగ్యంతో అకాల మృతి చెందడం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు, 'సేవారత్న' అవార్డు గ్రహీత డా. వెన్న ఈశ్వరప్ప తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామచంద్రయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ సంతాపం తెలిపారు. డా. వెన్న ఈశ్వరప్ప వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోవడంతో ఆయన సూచనల మేరకు స్థానిక బీజేపీ నాయకులు రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా డా. ఈశ్వరప్ప తరపున కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, భవిష్యత్తులో పార్టీ తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డమీది మల్లయ్య, మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చాకలి బాలయ్య, గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దొడ్డే రాములు, మాజీ ఎంపీటీసీ రేణుక దశరథ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు రాములు, నరేందర్ పాల్గొన్నారు.అలాగే గ్రామ బీజేపీ వార్డు మెంబర్లు కాకి ఆంజనేయులు, ఒగ్గు నరేష్, డి. అనంతమ్మ శంకర్, బీజేపీ యువ నాయకులు నీరెటి గోపాల్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కు చెక్

మద్యం తాగి వాహనం నడిపితే జైలే.

ఎస్సై జె నరేష్

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**



మండల పరిధిలోని డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. కల్వరాల గ్రామానికి చెందిన మండ్ల ఆంజనేయులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడగా ఫస్ట్ అడిషనల్ న్యాయమూర్తి శ్రీలత మూడు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై జె నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని నీ బంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరస్తామని తెలిపారు. ఇప్పటికే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జైలు శిక్ష పడటం వాహనదారులకు హెచ్చరికగా నిలుస్తుంది అని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని ముఖ్యంగా రాత్రి వేళలో వాహనదారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్ఐ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపకుండా కుటుంబ సభ్యులు యువత అవగాహన కల్పించాలని సూచించారు రహదారి భద్రత నియమబంధనాలు పాటిస్తూ వాహనాలు నడిపి పోలీసులకు సహకరించాలని కోరారు మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు న్యాయస్థానం ద్వారా కఠిన శిక్ష పడే అవకాశం ఉందని ఎస్ఐ జె నరేష్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కోర్ట్ కానిస్టేబుల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల జారీ,విచారణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి






**గద్వాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల మేరకు,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధరూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.మ్యాపింగ్ కాని, వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను సంబంధిత ఓటర్లకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు.నోటీసులు జారీ చేసిన అనంతరం విచారణ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని,నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి,అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత బీఎల్ఓలు,మండల ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఓటరు జాబితా సవరణలో పారదర్శకత,ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ నందిని,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

## - రాఘవేంద్ర కాలనీ,వేదనగర్‌లో ఆధ్యాత్మిక శోభ





సౌభాగ్యం,సుఖసంతోషాల కోసం వరలక్ష్మీ వ్రతం

**గద్వాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

శ్రావణ శుక్రవారం సందర్భంగా గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ,వేదనగర్‌లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో,నియమనిష్ఠలతో ఘనంగా నిర్వహించారు.పసుపు, కుంకుమ,పూలతో అలంకరించిన పూజా మండపాలు భక్తి పరిమళాలను వెదజల్లగా,ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.రాఘవేంద్ర కాలనీలోని శ్రీ లక్ష్మీ సత్యనారాయణ స్వామి ఆలయంలో 51 మంది మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు.అదేవిధంగా వేదనగర్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో 31 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు.ఉదయం నుంచే మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా సామగ్రిని సిద్ధం చేసుకుని,పసుపు,కుంకుమ,పూలతో అలంకరించిన వరలక్ష్మీ అమ్మవారిని భక్తితో కొలిచారు.బ్రాహ్మణ పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు భక్తిపారవశ్యంతో వరలక్ష్మీ వ్రత కథను శ్రద్ధగా విని,అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతానికి ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తారు.పురాణ కథనం ప్రకారం మగధ దేశంలోని కుండిన నగరానికి చెందిన చారుమతి అనే సద్గుణశీలురాలికి వరలక్ష్మీదేవి స్వప్నంలో దర్శనమిచ్చి వ్రత విధానాన్ని వివరించినట్లు చెబుతారు.చారుమతి భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించగా అమ్మవారి అనుగ్రహంతో ఆమె కుటుంబానికి సుఖసంతోషాలు,ఐశ్వర్యం,సౌభాగ్యం కలిగినట్లు వరలక్ష్మీ వ్రత కథలో పేర్కొంటారు.ఈ నేపథ్యంలో మహిళలు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీదేవిని భక్తితో ఆరాధిస్తూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు,సౌభాగ్యం,ఐశ్వర్యం,సంతానాభివృద్ధి కలగాలని ప్రార్థించారు.అమ్మవారి కృపతో కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతాయని భక్తులు విశ్వసించారు. వేదమంత్రాల ఘోష,మహిళల మంగళగీతాలు,అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి.మహిళలు భక్తి,ఆనందంతో పూజల్లో పాల్గొని,కుటుంబ సౌభాగ్యం కోసం సామూహికంగా ప్రార్థించారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలు పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

# బీసీ మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం

మహబూబ్‌నగర్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విష్ణు నందన్ తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు కుట్టు మిషన్లు అందించి, ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. పథకానికి అర్హత కలిగిన బీసీ మహిళల నుంచి ప్రస్తుతం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



### సెప్టెంబర్ 13 వరకు దరఖాస్తులు:

ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 13, 2026 వరకు కొనసాగుతుందని విష్ణు నందన్ వెల్లడించారు. అర్హులైన బీసీ మహిళలు ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసరమైన వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

### స్వయం ఉపాధికి అవకాశం:

ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన బీసీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విష్ణు నందన్ కోరారు. కుట్టు మిషన్ ద్వారా ఇంటి వద్దనే ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. పథకానికి సంబంధించిన మరిన్ని వివరాలు, దరఖాస్తు ప్రక్రియపై సందేహాల నివృత్తి కోసం మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి రచనలు దోహదం చేస్తాయి

## 'బడి మొగ్గలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి డా. భీంపల్లి శ్రీకాంత్ రచించిన 'బడి మొగ్గలు' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం చేసే పాఠశాలలు, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రతిబింబించేలా పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. రచయితకు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవభావం ఈ రచన ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ఇలాంటి రచనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఐ. విజయకుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేలా 'బడి మొగ్గలు' పుస్తకం రూపుదిద్దుకుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తే వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, జి.సి.డి.ఓ. అస్రాఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.




# రూపారెడ్డి హత్యను ఖండిస్తూ ఉపాధ్యాయుల ర్యాలీ.. చిన్నంబావి

## -తహసీల్దార్‌కు ఉపాధ్యాయుల వినతిపత్రం

## - నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

చిన్నంబావి, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను ఖండిస్తూ చిన్నంబావి మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. పలు ప్రైవేట్ విద్యాసంస్థలు పాక్షికంగా బంద్ పాటించగా.. ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నంబావి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ 'ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి..రూపారెడ్డి హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి' అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ లింగస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్పే ఉపాధ్యాయులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. ఒకప్పుడు 'మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ' అంటూ గురువులను గౌరవించే సంప్రదాయం ఉండేదని గుర్తుచేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఇంటి నుంచే క్రమశిక్షణ అలవర్చాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టేందుకు ఉపాధ్యాయులకు తగిన స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులపై దాడులు, బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపారెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష విధించాలని,భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, రాజ్‌కుమార్, హఫ్రోస్, శశికళ, హబీబా, శ్రీకాంత్, సురేష్, రవీందర్, ఆంజనేయులు, మల్లికార్జున్, జునైద్ పాషా, పద్మ, సుజాత, శివలీల, సముద్ర, నీలోఫర్, యమునతో పాటు పలువురు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# పెండింగ్ భూసేకరణ, పరిహారం, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 21( ప్రజా జ్యోతి బ్యూరో ):**

నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తన క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

**సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి:**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సంబంధిత రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**ప్రాజెక్టుల పనులకు ఆటంకం లేకుండా చర్యలు:**




అంతకుముందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా భూసేకరణ, పునరావాస పనులను వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం జరగకుండా ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ, పునరావాస సమస్యల కారణంగా ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

## 13 పదవులకు 36 నామినేషన్లు.. 25న పోలింగ్, అదే రోజు ఫలితాల వెల్లడి





**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పోలీసు అధికారుల సంఘం ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, శుక్రవారం నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయింది. పోలీసు హెడ్ క్వాటర్స్ నుండి అదనపు ఎస్పీ వీణ రియాజ్ హుల్ హక్ మరియు సర్కిల్ వారీగా సీఐ లు వివిధ వింగ్స్ వారిగా డీఎస్పీ మహేష్ నామినేషన్లు స్వీకరించారు. మొత్తం 13 పదవులకు 36 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ఎన్నికల నోడల్ అధికారిగా ఐజ=దీ డీఎస్పీ మహేష్ నిర్వహించనున్నారు.నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ శనివారం నిర్వహించనున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థులు ఈ ఏడాది జనవరి 1 నాటికి కనీసం ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసి ఉండాలి. అలాగే ఉద్యోగ విరమణకు ఇంకా ఐదేళ్ల సర్వీస్ ఉండాలి. గత మూడేళ్లలో ఎలాంటి మేజర్ పనిష్మెంట్ ఉండకూడదు. అదేవిధంగా రెండు పర్యాయాల కంటే ఎక్కువగా సంఘం పదవిని నిర్వహించి ఉండకూడదు.ఈ నిబంధనలకు అనుగుణంగా లేని నామినేషన్లను పరిశీలన సమయంలో తిరస్కరించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు అనంతరం అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులను ఎన్నుకోనున్నారు. ఎన్నికైన సంఘం ప్రతినిధులు మూడేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. పోలీసు అధికారుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, ఐక్యత కోసం సంఘం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మానోపాడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మెన్ యూనిఫాం టర్న్‌అవుట్,కిట్ ఆర్టికల్స్,స్టేషన్ రికార్డులు,పరిసరాలు,సిబ్బంది బ్యారెక్స్,క్రైమ్ వాహనాలను ఆయన పరిశీలించారు.పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదని,ప్రజల పట్ల బాధ్యత,సేవాభావం,చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని ఎస్పీ తెలిపారు.పోలీసు సిబ్బంది ప్రతి చర్య ప్రజల నమ్మకాన్ని పెంపొందించేలా ఉండాలని,సేవాభావం,నిజాయితీ,అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు,రాత్రి బీట్‌ల ద్వారా నిఘా పెంచాలని సూచించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందికి సూచించారు.పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,గ్రామ పెద్దలు,యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని అన్నారు.రౌడీ,సస్పెక్ట్,హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని,అవసరమైన వివరాలను ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ పరికరాలను వినియోగిస్తూ అనుమానితుల వేలిముద్రలను పరిశీలించి పాత నేరస్తులను గుర్తించాలని తెలిపారు. నేరాల నియంత్రణ,ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ 2.0,పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్,టీఎస్-కాప్,ఈ-సాక్ష్య,టెక్ డాటం, ఐరాడ్,దర్పణ్,సీఈఐఆర్,సీడీఆర్,పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్,బాడీవోర్న్ కెమెరాలు తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ సాంకేతికతపై పూర్తి స్థాయిలో పట్టు సాధిస్తే భవిష్యత్ విధుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాల నివారణపై పాఠశాలలు,కళాశాలలు,పని ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ పరిధిలోని ప్రతి పాయింట్‌ను తనిఖీ చేస్తూ డయల్-100/112 కాల్స్‌కు వేగంగా స్పందించాలని సూచించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి విధి,వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు.సిబ్బంది పరస్పరం స్నేహపూర్వకంగా ఉంటూ సానుకూల ఆలోచనలతో విధులు నిర్వహించాలని సూచించారు.విధులు,వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,డీఎస్పీ మొక్కలు నాటారు.








## వర లక్ష్మి వ్రతం భక్తుల సంబరం

మొదటిపేజీ తరువాయి

# మహమ్మదాబాద్ శివాలయం లో సామూహిక పూజలు

**మహమ్మదాబాద్, ఆగస్టు 21(ప్రజా జ్యోతి )**

శ్రావణ మాస చివరి శుక్రవారం రోజు మహమ్మదాబాద్ స్థానిక శివాలయం లో సామూహిక వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మి అమ్మ వారిని కలశం లో ఆవానం చేసి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రత కథను చదివి, తోటి ముత్తదువలను వాయనం అందజేశారు. కుటుంబ సభ్యులు ఆయురాగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఐశ్వర్యం కలగాలని అమ్మ వారిని ప్రార్థించారు. వ్రతం దందర్భంగా స్థానిక శివాలయం లో భక్తుల సందడి నెలకొంది. మంగళ వాయిద్యాలతో భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఆలయ ప్రాంగణం లో నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం పి పి లు శాంతి రంగ్య,అనురాధ, మండల టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డి గోపాల్,ఆలయ కమిటీ సభ్యులు ప్రమీల, మానిమాల, అలవేలు, వరలక్ష్మి, కే విజయ లక్ష్మి, జనార్ధనాచారి, అశోక్, లత, డీసీసీ సభ్యులు అనంతయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, కోశాధికారి కేశవులు, ప్రధాన కార్యదర్శి నర్సిములు పుట్టి రాములు తో పాటు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అక్రమంగా మట్టి తవ్వకం

# రవాణా వాహనాలు స్వాధీనం

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 21:**

కోదండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరుపాకుల గ్రామంలోని చేపల చెరువు కట్ట సమీపంలో శుక్రవారం బ్లూ కోల్ట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అక్రమంగా మట్టి తవ్వకం మరియు రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించారు. కోదండాపూర్ పి ఎస్ ఆదేశాల మేరకు పి సి-1200 గంధం పృధ్విరాజ్ మరియు -831 పి.సాయిబాబా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, టీఎస్ 34 జి 8236,టీఎస్ 33 జీ6242 నంబర్ల గల రెండు ట్రాక్టర్లు, రిజిస్ట్రేషన్ నంబర్ లేని ఒక ట్రాక్టర్ మరియు టీజీ07 ఎన్ 0925 నంబర్ గల జెసిబి ను తనిఖీ చేశారు. ట్రాక్టర్లలో మట్టి లోడ్ చేసి ఉండగా, డ్రైవర్లు ఎటువంటి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేదా ట్రాన్సిట్ డాక్యుమెంట్లు చూపించలేకపోయారు. ప్రాథమిక విచారణలో కరుపాకుల గ్రామ శివారులోని కృష్ణా నది ప్రాంతం నుండి జెసిబి సహాయంతో అనుమతి లేకుండా మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది. ట్రాక్టర్ డ్రైవర్లను గొల్ల కృష్ణయ్య,గొల్ల రాజేష్ కుమార్ మరియు వీరప్పోగు జయరాంగా గుర్తించారు. పోలీసులను గమనించిన జెసిబి డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. అక్రమ మట్టి తవ్వకం మరియు రవాణాకు ఉపయోగించిన మూడు ట్రాక్టర్లు మరియు ఒక జెసిబి ను కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. అనుమతులు లేకుండా ప్రభుత్వ/నది పరివాహక ప్రాంతాల్లో మట్టి,ఇసుక లేదా ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోదండాపూర్ పోలీసులు కోరుతున్నారు. ఏఎస్ఐ శ్రీనివాసులు కోదండాపూర్ పోలీస్ స్టేషన్



# గ్రామాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: కృష్ణ ఎస్ ఐ ఎస్ యం నవీద్

**కృష్ణా ఆగస్టు 21 (ప్రజా జ్యోతి )**

కృష్ణ: మన ఊరు మన పోలీస్ కార్యక్రమంలో భాగంగా కృష్ణ మండలంలోని కుసుమూర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ప్రజలకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై కృష్ణ ూ× ూవీ నవీద్ అవగాహన కల్పించారు. ప్రజలకు పోలీస్ శాఖతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడేలా, గ్రామాల్లో శాంతిభద్రతలు, చట్టపరమైన అంశాలు, ప్రజల భద్రతకు సంబంధించిన సమాచారాన్ని చేరవేయడంలో పోలీస్ వాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్లు, బ్యాంకింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ టీ పి, పి ఐ యన్, సి వి వి,బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు ఇతరులకు వెల్లడించవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడం, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాలు, గ్రామ ప్రవేశనిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):**

మార్చల గ్రామానికి చెందిన నీరటి చంద్ర మౌళి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడుతూ అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య మాజీ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు కిషోర్,,మల్లేష్,బాలరాజ్, మేకల బాలరాజు, నాయకులు తాంద్ర తిరుపతి,శేఖర్, రాంరెడ్డి, యాదగిరి రెడ్డి, ఐలయ్య, గిరి,పురుషోత్తం, వెంకటయ్య ఉన్నారు.



# చిట్టెం.వెంకటేశ్వర రెడ్డి లాంటి ఫైర్‌బ్రాండ్ నాయకుడు మరొకరు లేరు.

## ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు: మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి..

### చిట్టెం.వెంకటేశ్వర రెడ్డి ఆశయ సాధనలో విజయం సాధించాం..

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**











చిట్టెం వెంకటేశ్వర రెడ్డి లాంటి ఫైర్‌బ్రాండ్ రాజకీయ నాయకుడు మరొకరు లేరని, ఆయన దరిదాపుల్లోకి కూడా ఎవరూ రాలేరని నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం.శివ కుమార్ రెడ్డి అన్నారు.శు క్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో చిట్టెం వెంకటేశ్వర రెడ్డి 60వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.చిట్టెం వెంకటేశ్వర రెడ్డి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కావాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని పేర్కొన్నారు.చిట్టెం వెంకటేశ్వర రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయ సాధన కోసం,ఆయన కన్న కలలను నిజం చేయడం కోసం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు,ఓటములు, అవమానాలు,కేసులు ఎదుర్కొన్నానని తెలిపారు."నా స్థానంలో మరొకరు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారేమో" అని ఎన్నో అవమానాలు ఎదురైనా ప్రజల కోసం వెనుకడుగు వేయలేదని భావోద్వేగన్ని వ్యక్తం చేశారు. చిట్టెం వెంకటేశ్వర రెడ్డి ఆశయ సాధనలో విజయం... మీ అందరి సహకారంతో చిట్టెం వెంకటేశ్వర రెడ్డి గారి రక్తం చిట్టెం.పర్ణికమ్మ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని, ఆయన ఆశయాన్ని సాధించుకున్నాం. ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఉంది" అని కుంభం శివ కుమార్ రెడ్డి అన్నారు.అధికారం అనేది రాచరికం కాదని, అధికార దర్పం ప్రదర్శించడం అంతకన్నా కాదని నిరూపిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సేవ చేస్తున్నామని తెలిపారు.ఒక్క ఓటు వేస్తే నలుగురం సేవకులుగా పనిచేస్తామని చెప్పాం.. అదే మాటను ఇప్పుడు నిజం చేస్తున్నాం" అని అన్నారు.సేవకార్యక్రమాలకు మళ్ళీ పునరకితం..లయన్స్ క్లబ్ నుంచి ప్రారంభించిన తన సేవా కార్యక్రమాలకు మళ్లీ పునరంకితం అవుతానని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో తన వెంట నడిచిన లైన్స్ క్లబ్ సభ్యుల త్యాగాలను, సేవలను తాను ఎప్పటికీ మరువలేనని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సాగునీటితో నారాయణపేటకు కొత్త రూపుఎమ్మెల్యేగా చిట్టెం పర్ణిక రెడ్డి గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకువచ్చామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ఈరోజు ప్రతి చెరువుకు నీళ్లు తీసుకొచ్చాం.దీనిపై కొందరు విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనం" అని వ్యాఖ్యానించారు.రాజకీయంగా తనకు మోసం జరిగిన సందర్భంలో కూడా నిస్పృహ చెందకుండా ప్రజల్లోకి వెళ్లానని, ప్రజలు తన వెంట సైనికుల్లా కదిలి ఈరోజు తలెత్తుకొని గర్వంగా నిలబడే స్థాయికి తీసుకువచ్చారని అన్నారు.మరోవైపు మాతా శిశు ఆసుపత్రి,పార మెడికల్ కాలేజీ, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం జరుగుతోందని అన్నారు.డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు కొన్ని మండలాల్లో మంజూరు అయ్యాయని తెలిపారు. మెరుగైన రహదారుల నిర్మాణం,రైల్వే లైన్ ల అభివృద్ధితో వాణిజ్య ప్రాంతం అవుతుంది.ఈ ప్రాంత ప్రజల 90 ఏళ్ల కల అయిన రైల్వే లైన్ కోసం భుసేకరణ కోసం రూ.430 కోట్ల రూ.లు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు.అదేవిధంగా మక్తల్,నారాయణ పేట, మరికల్ వయా నారాయణపేట మీనాస్ పూర్ వరకు అలాగే నారాయణపేటపేరపల్లమద్దూరుకోస్గి రహదారులను నాలుగు లైన్ల రహదారులుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ రహదారులను కోస్గి రేడియల్ రింగ్ రోడ్డుతో పాటు మరికల్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో నారాయణపేట మెడికల్ హబ్‌గా,ఇండస్ట్రియల్ ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.దీంతో నారాయణపేట ప్రాంత ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఒకవైపు సాగునీటిని అందిస్తూ,మరోవైపు వాణిజ్యపరమైన అభివృద్ధికి బాటలు వేస్తూ నారాయణపేట రూపురేఖలను మార్చుతామని కుంభం శివ కుమార్ రెడ్డి అన్నారు. రైతుల నష్టపరిహారంపై దుష్ప్రచారం చేయొద్దు..గతంలో జిల్లా మెడికల్ కాలేజీ కోసం ఇచ్చిన 30 ఎకరాలకు భూ నష్టపరిహారం ఇప్పించకుండా తప్పించుకొని తిరిగిన వారు,ఆ రైతులను పోలీసులతో కొట్టించినవారు ఈరోజు మక్తల్ -పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ, నష్టపరిహారంపై సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తే కూడా వద్దని అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ఖబర్దార్.. నోటికాడ ముద్దను లాక్కునే వారికి తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించారు.ఎత్తిపోతల పథకంలో ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, ఎక్కడా అక్రమాలు, అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఆరోపణలు చేసేవారు ఆధారాలతో రావాలని సవాల్ చేశారు.పదవులు ఇక అవసరం లేదు.. ప్రజాసేవే ముఖ్యం.తాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆఖరి శ్వాస వరకు సేవాభావంతో పనిచేశానని కుంభం శివ కుమార్ రెడ్డి అన్నారు.నాకు ఇక పదవులు అవసరం లేదని పార్టీలకు అతీతంగా అందరికీ సేవలు అందిస్తానని తెలిపారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,చిట్టెం.అభిజయ్ రెడ్డి లు కలిసి తమ తండ్రి చిట్టెం.వెంకటేశ్వర రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని రాబోయే తరానికి వారు నాయకులుగా ఉంటూ వారి శేష జీవితాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి అంకితం చేసి సేవ మరియు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు...చిట్టెం. వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో పట్టణంలోని యశోద హాస్పిటల్ లో మెడికల్ క్యాంపు, వీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 10వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు లయన్స్ క్లబ్ తరపున ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ బట్టడ్, పట్టణ అధ్యక్షులు రవికుమార్ గౌడ్, లయన్ కుంభం శివకుమార్ రెడ్డిలు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.అనంతరం సివిఅర్ భవన్ లో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.